క్లుప్తంగా

మార్గదర్శకుడు కట్టమంచి



ప్రసంగిస్తున్న ఆచార్య అరుణకుమారి

తిరుపతి సిటీ: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయనశాఖ ఆధ్వర్యంలో బుధవారం ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమం జరిగింది. ఆచార్య కట్టమంచి రామలింగారెడ్డి పేరుతో జరిగిన ఈ కార్యక్రమంలో ఆధునిక సాహిత్య విమర్శ–దృక్పథాలు అనే అంశంపై హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు జి.అరుణకుమారి ప్రసంగించారు. ప్రాచీన కాలం నుంచి విమర్శ వ్యాఖ్యల రూపంలో ఉండేదన్నారు. ఆధునిక కాలంలో కట్టమంచి రామలింగారెడ్డి విమర్శను విచారం పదంతో సూచించారని, సీపీ బ్రౌన్ వంటి మహనీయుల కారణంగా గ్రంథపరిష్కరణ మెళకువలు నేర్చుకుందన్నారు. రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ వేమనపై చేసిన విమర్శ మనకు మార్గదర్శి అన్నారు. కార్యక్రమంలో వర్సిటీ ఇన్‌చార్జి వీసీ ఆచార్య సుందరవల్లి, తెలుగు విభాగాధిపతి రాజేశ్వరమ్మ, శ్రీనివాసులురెడ్డి, సునీల్ కుమార్, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె

తిరుపతి కల్చరల్: దీర్ఘకాలికంగా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌తో పోరాటాలు చేస్తూ వినతి పత్రాలు సమర్పిస్తున్నా స్పందన లేదని, అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కరించకుంటే ఈనెల 8వ తేదీ నుంచి సమ్మె చేపడతామని ఏపీ ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ప్రియదర్శిని, ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగాదేవి, కోశాధికారి అరుణ కుమారి డిమాండ్ చేశారు. ఏపీ పగతి శీల అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి తమ సమస్యల వినతి పత్రం సమర్పించి అనంతరం నిరసన వ్యక్తం చేశారు.

మహానటి సావిత్రికి రంగస్థలి నివాళి



సావిత్రి అభిమానులకు సత్కారం

తిరుపతి కల్చరల్: మహానటి సావిత్రి జయంతిని బుధవారం రాయలసీమ రంగస్థలి కళాకారులు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అభిమానులు కె.ప్రభ, బి.నీరజలను సత్కరించారు.రంగస్థలి కార్యదర్శి కేఎస్.రాజా, కళాకారులు పొన్నాల జేజిరెడ్డి, రవి, సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.



యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు

తుపాన్ ప్రభావంతో తిరుపతిలోని పలు ప్రాంతాల్లో వరద నీరు, వ్యర్థాలు పెద్ద ఎత్తున పేరుకుపోయాయి. తిరుపతి నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులు బుధవారం ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వ్యర్థాలను, చెత్త, ప్లాస్టిక్ వేస్టేజీని తొలగిస్తూ, కాలువలలో పూడికలు తీస్తూ, రోడ్లు, నివాసాల వద్ద బ్లీచింగ్ చల్లారు. –సాక్షి, ఫొటోగ్రాఫర్

తుపాన్ బాధితులకు బాసటగా..

- తుపాన్ బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

తిరుపతి రూరల్: మిచాంగ్ తుపాన్ బాధితులకు తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి బాసటగా నిలిచారు. తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు ఇళ్లు దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటిస్తూ, బాధితులు, పేదవారికి అండగా నిలుస్తూ, ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ నియోజకవర్గం వ్యాప్తంగా ఆయన పర్యటిస్తున్నారు. అందులో భాగంగా గురువారం తిరుపతి రూరల్ మండలం సాయినగర్ పంచాయతీలో పర్యటించారు. కూలిన చెట్లు, తెగిన విద్యుత్ లైన్లు, వర్షపు నీటితో ముంపునకు గురైన రహదారులు, దెబ్బతిన్న ఇళ్లను సందర్శించారు. నిరాశ్రయులైన జయనగర్‌లోని కుటుంబాలకు సర్పంచ్ డీపీ రమణతో కలిసి తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బియ్యం, కూరగాయలు, పప్పులు, నూనె తదితర నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఏ అవసరమొచ్చినా తానున్నానంటూ భరోసా కల్పించారు. యుద్ధ ప్రాతపదికన సహాయకచర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులకు సూచించారు. విద్యుత్ లైన్లు పునరుద్ధరించడం, నేలకొరిగిన చెట్లను తొలగించడం వంటి చర్యలు శరవేగంగా చేపట్టాలని ఆదేశించారు. మోహిత్‌రెడ్డి వెంట పార్టీ డివిజన్ అధ్యక్షుడు అవిలాల లోకనాథరెడ్డి, సాయినగర్ సర్పంచ్ రమణ, నాయకులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకూ పరిహారం

చంద్రగిరి: తుపాను కారణంగా పంట నష్టం వాట్లిల్లిన ప్రతి రైతునూ ప్రభుత్వ ఆదుకుంటుందని, వారికి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటుందని మండల ఉద్యాన అధికారిణి శైలజ హామీ ఇచ్చారు. వర్షాలకు దెబ్బతిన్న ఉద్యాన పంటలను బుధవారం ఆమె పరిశీలించారు. రైతులతో



పంటలను సంరక్షించుకోవడంపై రైతుతో మాట్లాడుతున్న ఉద్యాన అధికారిణి శైలజ

మాట్లాడారు. అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను ఎలా కాపాడుకోవాలో వివరించారు. ఇప్పటివరకు పొలాల్లో నీటి శాతం ఎక్కువగా ఉంటుందని, నీటి శాతం తగ్గిన తర్వాత రైతులు డీఏపీ, పొటాష్ ఎరువులను తగిన మోతాదులో వాడాలన్నారు. బంక నల్లరేగడి నేలలో ఎక్కువగా నీరు ఉండడం వల్ల ఎండు తెగులు, వేరు కుళ్లు తెగులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, దీని నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3గ్రా., లేదా



అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ ఆంజనేయులు

మెటలాక్సి +మాంకో జబ్ 2గ్రా లీటర్ నీటిలో కలిపి మొక్క వేరు వ్యవస్థ తడిసేలాగా పది రోజుల వ్యవధిలో మూడుసార్లు సాయిల్ డ్రెన్సింగ్ చేసుకోవాలని సూచించారు.

వరద బాధితులకు అన్నదానం

తిరుపతి కల్చరల్: నగరంలోని లక్ష్మీపురం 13వ డివిజన్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలైన తెలం గుంటా, ఎస్సీ కాలనీలో వరద నీరు చేరింది. వైఎస్సార్‌సీపీ నేతలు వారిని సురక్షితంగా షెల్టర్‌లోకి తరలించారు. డివిజన్ కార్పొరేటర్ కోటూరి ఆంజనేయులు, ఆయన కుమారుడు కోటూరి శశి సుమారు 500 మందికి అన్నదానం చేశారు.

పంటలకు రక్షణ అవసరం

తిరుపతి అర్బన్: మూడు రోజులుగా కురిసిన వర్షాలతో దెబ్బతిన్న పంటలకు రక్షణ కల్పించాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి దశరథరామిరెడ్డి రైతులకు సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 55వేల ఎకరాల్లో మామిడి పంట, నిమ్మ పంట 9500 ఎకరాల్లో, మిరప 850, పూలు 450, ఇతర కూరగాయలు 500 ఎకరాలు, బొప్పాయి 25, అరటి 100 ఎకరాలు సాగులో ఉందని చెప్పారు. పలుచోట్ల పంట నష్టం జరిగినట్లు వెల్లడించారు. నష్టంపై సర్వే చేస్తున్నట్లు తెలిపారు. మామిడి పొలంలో నీరు నిల్వ ఉండకుండా తొలగించాలని చెప్పారు. తెగుళ్లు సోకిన కొమ్మలను కత్తిరించాలని తెలిపారు. కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు, ఒక లీటర్ నీటికి కలిపి 15 రోజుల్లో వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలని తెలిపారు. ఆయా పంటలకు స్థానిక ఆర్బీకేల్లోని ఉద్యానవన సిబ్బందిని సంప్రదించి సూచనలు పాటించాలన్నారు.

ఎమ్మెల్యే పెళ్లికానుక పంపిణీ



పాకాల: పెళ్లి కానుకను అందజేస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి





చంద్రగిరి : గాండ్లవీధిలో.. రామచంద్రాపురంలో పెళ్లికానుక అందజేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

పాకాల: మండలంలోని ఆదినపల్లె పంచాయతీలో పెళ్లి చేసుకోబోతున్న నూతన వధూవరులకు చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పెళ్లి కానుకను అందజేశారు. బుధవారం ఈ కానుకను తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కాబోయే వధూవరులు మహేష్, కవితలకు బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, బాజికాలు, పట్టు బట్టలు, తిరుమల శ్రీవారి ప్రసాదం, గ్రీటింగ్ కార్డును అందజేశారు. కలకాలం సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గుండ్లూరి సురేష్, ఎంపీటీసీ శ్యామల, శ్రీరాములరెడ్డి, డాక్టర్ శివకుమార్, రాయలసీమ మోహన్ పాల్గొన్నారు.

చంద్రగిరి: చంద్రగిరి పంచాయతీ గాండ్లవీధికి చెందిన పవిత్ర, లోకేష్, అలాగే పాతపేట జోగులకాలనీకి చెందిన దుర్గ, గిరిధర్‌లకు వివాహం నిశ్చమైంది. చంద్రగిరి డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యే 'పెళ్లికానుక'ను అందజేశారు. ఎంపీటీసీలు దెయ్యాల మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, సద్దాం, అంగేరి రాజశేఖర్, అబీద్ తదితరులు పాల్గొన్నారు.

సూరావారిపల్లెలో..

రామచంద్రాపురం: మండలంలోని సూరావారిపల్లెకు చెందిన రాధికకు వివాహం నిశ్చయమైంది. ఆమె తల్లిదండ్రులు క్రిష్ణమ్మ, పెరుమాళ్‌రెడ్డికి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి బుధవారం పెళ్లికానుక అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ నాయకులు భానుకుమార్‌రెడ్డి, బీకిరెడ్డి, యశ్వంత్, వాసు, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో టీటీడీ చైర్మన్

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి బుధవారం విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈఓ కేఎస్ రామారావు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనం పలకగా ఆలయ చైర్మన్, ఈఓ అమ్మవారి ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.



భూమనకు స్వాగతం పలుకుతున్న చైర్మన్, ఈఓ

తిరుమలలో ముగ్గురు విద్యార్థుల అదృశ్యం

తిరుమల: తిరుమలలో ముగ్గురు విద్యార్థులు అదృశ్యమైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. తిరుమల టూటౌన్ ఎస్‌ఐ సాయినాథ్ చౌదరి వివరాల మేరకు.. స్థానిక ఆర్బీసీ సెంటర్‌లో నివాసం ఉంటున్న ఎస్.కృష్ణ కుమారుడు ఎస్. చంద్రశేఖర్(13), యోగేష్ కుమారుడు వైభవ్ యోగేష్(13), శ్రీవర్ధన్(13) స్థానిక ఎస్వీ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నారు. స్నేహితులు కూడా కావడంతో మధ్యాహ్నం పాఠశాలలోని ఉపాధ్యాయులకు ఇంటి దగ్గర నుంచి పుస్తకాలు తెచ్చుకుంటామని చెప్పి ఇంటికి చేరుకున్నారు. ఇంటిలో ఉన్న ల్యాప్‌టాప్ తీసుకుని బయటకు వచ్చారు. విద్యార్థులు ఇంటికి రాకపోవడంతో పాఠశాలలో విచారించగా మధ్యాహ్నమే వెళ్లి పాఠశాలకు



చంద్రశేఖర్, వైభవ్ యోగేష్, శ్రీవర్ధన్

రాలేదని ఉపాధ్యాయులు తెలిపారు. దీంతో తిరుమల టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ఆధారంగా తిరుపతికి చేరుకున్నట్లు గుర్తించారు. ఆపై విద్యార్థుల ఆచూకీ తెలియరాలేదు. చిన్నారులను గుర్తిస్తే పోలీస్ స్టేషన్ నెం. 0877–2289031కు సమాచారం అందించాలని ఎస్‌ఐ కోరారు.

సీపీఆర్‌పై అవగాహన

తిరుపతి తుడా: ఎస్వీ వైద్య కళాశాల భువన విజయం ఆడిటోరియంలో వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బందికి కార్డియో పల్మనరీ రెసుసైటేషన్ (సీపీఆర్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ.. గుండెపోటు ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యశాఖ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. గుండె ఆగిపోయినప్పుడు సీపీఆర్ అనేది రోగిని సకాలంలో రక్షించగలదని.. ఎవరికైనా గుండె ఆగిపోయినప్పుడు.. ఎక్కడైనా ఈ చర్యలు తీసుకోవడం ద్వారా అతన్ని రక్షించవచ్చని అన్నారు. మంచి ఆహారపు



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

అలవాట్లు, వ్యాయామం చేయడం ఉత్తమమని సూచించారు. రుయా సూపరింటెండెంట్ రవి ప్రభు, వైస్ ప్రిన్సిపల్ వెంకట్, అనస్థీషియా హెచ్‌ఓడీ రాధా, డాక్టర్లు విజయ భాస్కర్, శ్రీనివాస రావు పాల్గొన్నారు.

కుమారికి విశిష్ట శాస్త్రవేత్త అవార్డు

తిరుపతి సిటీ: శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అప్లైడ్ మైక్రో బయాలజీ విభాగానికి చెందిన ఆచార్య చండీ కుమారి విశిష్ట శాస్త్రవేత్త అవార్డును అందుకున్నారు. ఇండోనేషియాలో బాలి యూనివర్సిటీలో బుధవారం జరిగిన నేచురల్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్ అండ్ సస్టెయినబులిటీ డివిజన్ అనే కార్యక్రమంలో వర్సిటీ అధికారులు



అవార్డును అందుకుంటున్న కుమారి

అవార్డును అందజేశారు. ఆమె చేసిన బోధన, పరిశోధన సేవలకు అవార్డు లభించింది.

పన్ను బకాయిలపై ప్రత్యేక దృష్టి

- కమిషనర్ హరిత



అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ హరిత

తిరుపతి తుడా: నగరంలో మున్సిపల్ కార్పొరేషన్‌కు రావాల్సిన పన్ను బకాయిలపై దృష్టి సారించాలని కమిషనర్ హరిత అధికారులకు సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. పన్ను వసూళ్ల విషయంలో అలసత్వం వద్దని, ఇంటి పన్నులు రూ. 26 కోట్లు, నీటి కొళాయి పన్నులు రూ.9 కోట్లు, భూగర్భ డ్రైనేజీ పన్నులు రూ. 4 కోట్ల వరకు వసూలు కావాల్సి ఉందన్నారు. నగరంలోని అన్ని భవనాలు, ఖాళీ స్థలాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. నీటి కొళాయి పన్నులు చెల్లించకపోతే, కనెక్షన్ కట్ చేయాల్సి వస్తుందని బకాయిదారులకు తెలియజేయాలన్నారు. బకాయిల వసూళ్ల విషయంలో సచివాలయ అడ్మిన్లు, అమెనిటీస్, ప్లానింగ్ సెక్రటరీలతో ఏర్పాటు చేసిన టీమ్ ద్వారా పని చేయాలని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, కేఎల్ వర్మ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ జిల్లా కమిటీ ఎంపిక

తిరుపతి కల్చరల్: టాక్సీ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీని బుధవారం ఎంపిక చేశారు. రెండు రోజులుగా జరిగిన యూనియన్ జిల్లా మహాసభలు బుధవారం ముగిశాయి. జిల్లాలో టాక్సీ కార్మికుల సమస్యలపై పోరాటాలకు సన్నద్ధం కావాలని తీర్మానించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా సురేష్, ప్రధాన కార్యదర్శి ఏపీ.బాల, ఉపాధ్యక్షులుగా నవీన్‌కుమార్, ప్రశాంత్, త్రిలోక చౌదరి, యువరాజ్, ఎల్‌కే.నాయుడు, నీలకంఠం, సహాయ కార్యదర్శులుగా ధనరాజ్, సుధాకర్, రమణయ్య, పూర్ణచంద్రారెడ్డి, రైల్వే బాల, సురేష్, కోశాధికారిగా ఆర్‌వీ.రమేష్ సహా పది మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు.

ఆదర్శప్రాయుడు అంబేడ్కర్

- వాడవాడలా బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి
- నివాళులర్పించిన అధికారులు, వివిధ పార్టీల నేతలు

తిరుపతి తుడా: అంబేడ్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి కార్పొరేషన్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ..బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి బాటలు వేసిన ఆయన అందరి మదిలో చిరస్మరణీయుడని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నారాయణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, తుడా సెక్రటరీ లక్ష్మి, చంద్రశేఖర్, స్మార్ట్ సిటీ జీఎం చంద్రమౌళి, హెల్త్ ఆఫీసర్ అన్వేష్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే స్విమ్స్‌లో డైరెక్టర్ ఆర్వీ కుమార్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

–తిరుపతి సిటీ: శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ ప్రభాకర్ రెడ్డి అంబేడ్కర్ సేవలను కొనియాడారు. జీపీ లీలావతి, సత్యగోపాల్ పాల్గొన్నారు.

- జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో వీసీ జీఎస్‌ఆర్ కృష్ణమూర్తి అంబేడ్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.
- ఎస్వీయూ ముఖ ద్వారంలోని విగ్రహానికి పలు విద్యార్థి సంఘాలు నివాళులర్పించాయి. వర్సిటీ వీసీ సుందరవల్లి, రిజిస్ట్రార్ హుస్సేన్ పూలమాల వేశారు.
- **తిరుపతి కల్చరల్:** వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లారపు మధు ఆధ్వర్యంలో పలువురు దళిత, గిరిజన సంఘాల నేతలు ఎస్వీయూ వద్దనున్న అంబేడ్కర్‌కు గజమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే ఎస్‌బీఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సునీల్, రవీంద్ర నాయక్, టి.బాబు, శ్రీరాములు పాల్గొన్నారు.
- **తిరుపతి రూరల్:** సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన



వ్యవసాయ కళాశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో..

మహనీయుడు అంబేడ్కర్ అని ఎస్పీడీసీఎల్ టెక్నికల్, హెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ ఎస్‌వీఎస్ సుబ్బరాజు పేర్కొన్నారు. తిరుపతిలోని ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని విగ్రహానికి నివాళులర్పించారు. ఫైనాన్స్ డైరెక్టర్ బాబు, చీఫ్ జనరల్ మేనేజర్లు లక్ష్మీనరసయ్య, ధర్మజ్ఞాని, రమణాదేవి పాల్గొన్నారు.

- **రామచంద్రాపురం:** బీఆర్ అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, భానుకుమార్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రాజేష్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.
- **పాకాల:** మండలంలోని మొగరాల జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం సుమలత, అంబేడ్కర్ భవన్‌లో గుండ్లపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో నివాళులర్పించారు.
- **తిరుపతి గాంధీ రోడ్:** ఆర్టీసీ బస్టాండ్ వద్ద బీజేపీ నేత గుండాల



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ హరిత



రామచంద్రాపురంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి



పాకాల : అంబేడ్కర్ భవన్ వద్ద దళిత సంఘం నాయకులు

గోపీనాథ్ రెడ్డి నివాళులర్పించారు.

- **తిరుపతి అర్బన్:** అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అశోక్‌రెడ్డి, వీఆర్వోల సంఘం తిరుపతి డివిజన్ అధ్యక్షుడు చెంగ్రాయల్, డీటీ శ్యామ్‌ప్రసాద్, జీవన్‌కుమార్ నివాళులర్పించారు. సెంట్రల్ బస్టాండ్, అలిపిరి, మంగళం డిపోల్లో జరిగిన కార్యక్రమంలో డీపీటీఓ చెంగల్‌రెడ్డి, సీటీఎం భాస్కర్, పీఓ పార్థసారథి, డీఎంలు బాలాజీ, హరిబాబు, భాస్కర్‌రావు పాల్గొన్నారు.